


ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం జనవరి 30 , 2024 10 పేజీలు

# ప్రజా ప్రతినిధులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



**అదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రత్నమాల తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు 2 సార్లు అభివృద్ధి సమావేశాలునిర్వహించాలని,మంగళ,బుధ, గురువారాల్లో 3 రోజుల పాటు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీన ఉమ్మడి జిల్లాకు రానున్న ముఖ్యమంత్రికి జిల్లాలోని వివిధ అభివృద్ధి పనులు, వాటికి అవసరమైన నిధులకు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు.అధికారులు సమన్వయంతో జిల్లాలో అభివృద్ధి పనులు చేయాలని, రహదారి పనులకు సంబంధించి అనుమతి వచ్చిన వాటిని వెంటనే మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, అన్ని మండలాల జడ్పిటిసిలు,ఎంపీపీలు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 29,పూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్, సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

తరువాయి...2లో

# కేస్లాపూర్‌లో పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**ఆదిలాబాద్ జనవరి 28 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కేస్లాపూర్‌లో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో కలెక్టర్ పర్యటించారు. సీఎం పర్యటనలో భాగంగా నాగోబా దర్శనం, హెలి ప్యాడ్, దర్బార్ హాల్ లో సభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు.గిరిజన,ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలకు సంబంధించి స్టాల్‌లను ఏర్పాటు చేయాలనీ, పొదుపు సంఘాల మహిళలను గుర్తించాలని సూచించారు.నాగోబా దేవాలయ ప్రాంగణంలో వివిధ నిర్మాణపనులు వెంటనే పూర్తీ చేయాలనీ ఆదేశించారు.హెలిపాడ్ వద్ద అగ్నిమాపక వాహనాన్ని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని,ఇతర అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావ్,డిఆర్ డివో పిడి కిషన్, రెవిన్యూ, పంచాయతీ,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...

మంచిర్యాల పట్టణానికి చెందిన జాడి రాజమల్లు తన తండ్రి నుండి వారసత్వంగా తనకు సంక్రమించిన భూమికి సంబంధించిన హద్దులు, మ్యాప్, నకలు ప్రతుల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందని, మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన మడిపెల్లి పద్మ తాను 1994లో మందమర్రి శివారులో భూమిని కొనుగోలు చేసి నాటి నుండి



సాగు చేసుకుంటున్నామని, ధరణిలో వేరే వారి పేర్లు రావడంతో పాటు ఇట్టి భూమిని విక్రయించినట్లుగా రికార్డులలో పొందుపరిచారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ పట్టణంలోని నాగార్జునకాలనీకి చెందిన సిహెచ్.శ్రీలత తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని, కొడుకుతో కలిసి ఒంటరిగా జీవిస్తున్నానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి



చెందిన పోచంపల్లి కొమురయ్య హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రామ శివారులో తనకు కలిగిన పట్టా భూమికి సంబంధించి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీనివాస్ తనకు మందమర్రి శివారులో ఉన్న పట్టా భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకుని పట్టా పుస్తకం పొందారని, వివరాలను తొలగించి తన పేరిట పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దె రాగడి ప్రాంతానికి చెందిన కునారపు ప్రకాష్ తన తండ్రి పేరిట కేతనపల్లి శివారులో ఉన్న భూమిని తన పేరిట నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం దసురయ్య, దుర్గం రాజ్ కుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న పట్టా భూమికి సంబంధించి రికార్డులలో వేరే వారి పేర్లు వస్తున్నాయని, సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి చెందిన దుర్గం దసురయ్య ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు తమ గ్రామంలో అనర్హులకు అందుతున్నాయని, ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన చుంచు శ్రీనంద తనకు దండేపల్లి మండలం కన్నేపల్లి గ్రామ శివారులో తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి ఉందని, విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన పుప్పాల నారాయణ తాను 1985 లో రిజిస్ట్రేషన్ ద్వారా భూమిని పొందానని, ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్లో సర్వేనెంబర్ తప్పుగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు



చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చే అర్జీలను తక్షణం పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూ సంబంధ, ఆసరా ఫించన్లు, ఉపాధి, విద్యా, వైద్యం, తదితర సమస్యలపై దరఖాస్తుదారులు అదనపు కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ గణపతి, ఆర్డీఓ స్రవంతి, మైనారిటి సంక్షేమ అధికారి రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

- అధికార ప్రతినిధి బాయిన్‌వార్ గంగారెడ్డి రాజీనామా.
- కంది శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక.
- ఆయన వెంటే మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సన్నిహితుడు

**ఆదిలాబాద్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. ముఖ్య నాయకులతోపాటు కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు పార్టీని వీడుతూ అధికార కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. దీంతో గులాబీ పార్టీ మొత్తం ఖాళీ అయిపోయి క్రమక్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. తాజాగా బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బాయిన్‌వార్ గంగారెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సన్నిహితుడు, దీపాయిగూడ గ్రామానికి చెందిన పోతారెడ్డి పదవీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వాని%శీ%చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దుర్గం రాజేశ్వర్, జైనథ్ జడ్పీటీసీ అరుంధతి వెంకట్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, బోనం మల్లయ్య, దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు సమయం కాకముందే గేట్లు బంద్



**తలమడుగు,జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండల కేంద్రంలో గల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంకు ప్రతిరోజు 5 గంటల వరకు వర్కింగ్ అవర్స్ చేస్తారు. అందులో 4 గంటల వరకు అన్ని ట్రాన్సాక్షన్స్ డబ్బులు బ్యాంకులో వేసుకోవచ్చు అకౌంట్లో నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చు కానీ సోమవారం రోజు 4 గంటలకు ముందే బ్యాంకు లోపల కస్టమర్లు ఉండగానే లోపల గేట్లు గుంజి ఆ గేట్లకు తాళం వేశారు. 4 కాలేదు కదా అని కొంతమంది కస్టమర్లు వచ్చి అదే గేటు దగ్గర ఆగిపోయారు కస్టమర్లలు తీయమని అన్నా కూడా తీయలేదు. ఇదేంటి మా డబ్బులు మేము లేపుకోవడానికి సమయానికంటే ముందే వచ్చిన మమ్మల్ని వెళ్ళనివ్వట్లేదని ఆ కస్టమర్లు మండిపడుతున్నారు. మరి ఇకనుంచి అయినా సమయం వరకు గేట్లు తెరిచి ఉంటాయో కస్టమర్లే కదా అని సమయానికి ముందే గేట్లకు తాళం వేసేస్తారో చూడాల్సిందే.



# రైతులకు, మహిళలకు సాగు నీరు పొదుపుపై శిక్షణా కార్యక్రమం







**ఖానాపూర్,జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

సత్తనపెల్లి రైతువేదికలో డ్రీమ్ సొసైటీ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖానాపూర్ మరియు కడెం మండల రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు వాటర్ బడ్జెట్, సహజ వనరుల యాజమాన్య పద్ధతులు, జీవనోపాదులు, వ్యవసాయ అనుబంధ, వ్యవసాయేతర జీవనోపాదులు, సాగు నీటి పొదుపు పద్ధతులు మరియు నీటి బడ్జెట్ ప్రాధాన్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టుమిషన్ కుదుతున్న మహిళలకు టైలరింగ్ కిట్స్ , రైతులకు రేయిన్ పైప్ లు, పసుపు రైతులకు పసుపు పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై ముఖ్యంగా ఎకో స్ప్రింక్లర్ ప్రాముఖ్యత మరియు ఉపయోగం గురించి అవగాహన కల్పించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి యాజమాన్య ఆవశ్యకత చాలా ఉంది అని , అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకొని ,అధిక దిగుబడులు వచ్చేలా నూతన పద్ధతులను అవలంబించాలని సూచించమన్నరు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి రాజేందర్ రెడ్డి, డ్రీమ్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రణీత, ఖానాపూర్ మండల కోఆర్డినేటర్ చిన్నయ్య, కడెం మండల కోఆర్డినేటర్ సంధ్య, సత్తనపల్లి గ్రామ సర్పంచ్ , రైతులు పాల్గొన్నారు.

## పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య ఉద్దేశం

### - వెడ్మ బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు అక్షయ్ పటేల్



**ఆదిలాబాద్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలకేంద్రంలో పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య ఉద్దేశమని వెడ్మ బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు అక్షయ్ పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చేందుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు 5,6 నెలలుగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ అన్నదాన కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు ఉన్నారు.

# కిట్లు సరే.. డబ్బులేవీ?

**- యాదాది నుంచి కేసీఆర్ కిట్**

**- నిధులు విడుదల బంద్- కిట్లు ఇస్తున్నప్పటికీ..**

**- డబ్బులు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం - ' కొత్త ప్రభుత్వంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్**

**ఆదిలాబాద్, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ అస్పత్రుల్లో ప్రసవాలు పెంచడం, బృణ హత్యలను నివారించడం కోసం గత ప్రభుత్వం 2017 సంవత్సరంలో కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో బాగంగా శిశువుకు అవసరమైన వస్తువులను అందించడంతో పాటు. ఆడశిశువు జన్మిస్తే రూ. 13వేలు, మగ శిశువు జన్మిస్తే రూ 12 వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. 2022 జూన్ మాసం వరకు బాగానే నడిచినా.తర్వాత నుంచి ఇప్పటివరకు 63780 గర్భిణులు,బాలింతలకు ఆర్థిక సాయం అందలేదు దాంతో జిల్లాలో రూ.కోట్లల్లో బకాయిలు పేరుకు పోయాయి.ప్రస్తుతం ప్రభుత్వం మారి,కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పెండింగ్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. 2022 నుంచి కేసీఆర్ కిట్ వస్తువలతో కూడిన బ్యాగును అందజేస్తున్నప్పటికీ,ఆర్థిక సాయం మాత్రం విడుదల కావడం లేదు. మొదటి కాన్పుకు సంబంధించిన పీఎం మాతృ వందన యోజన పథకం కింద రూ. 5 వేల వరకు వస్తుండగా దాన్ని గత ప్రభుత్వం రెండు కాన్పులకు కూడా ఇచ్చేలా పథకాన్ని రూపొందించి సాయాన్ని పెంచింది. ఈ క్రమంలో ప్రభుత్వా సుత్రుల్లో ప్రసవాలు పెరగడం తోపాటు. ఎపిక్స్ (యాంటినెంటల్ చెకప్)తో, ఫుర్ ఇమ్యూనైజేషన్ కూడా బాగా పెరిగింది.ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోయాయి.అయితే రెండేళ్లుగా ఈ పథకం కింద నిధులు విడుదల కాకవడంతో మళ్లీ పూర్వస్థితి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అసలు పేరు మార్చి, ఎంపీహెచ్





కిట్లను అందజేస్తుండగా నిధుల విడుదలపై మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పవచ్చు.

### పూర్వ స్థితి వచ్చే ప్రమాదం

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచడం ప్రసవాలు పెరగడం, తద్వారా శిశు మరణాలను తగ్గించడం కోసం ఈ పథకం రూపొందించగా.మొదట్లో ప్రభుత్వాస్పత్రులకు వెళ్లడానికి గర్భిణులు జంకారు తర్వాత సౌకర్యాలు మెరుగుపడటం.జిల్లాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు కూడా ఏర్పాటయ్యాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎనోచ్ఎం( నేషనల్ హెల్త్ మిషన్) కింద భారీగా నిధులు విడుదల చేయడంతో ఒకప్పుడు ప్రైవేటులో ఎక్కువగా ఉండే ప్రసవాలు. ప్రస్తుతం ప్రభుత్వా ఆసుత్రుల్లోనే ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేసీఆర్ కిట్ దోహదం చేశాయి.అయితే మొదట్లో మంచిగానె నిధులు విడుదల చేసిన ప్రభుత్వం మూడేళ్లుగా నగదు బదిలీ కేసీఆర్ కిట్ దోహదం చేశాయి. ప్రభుత్వం మూడేళ్ళుగా పూర్తిగా నిధులు ఆపేసింది, ప్రభుత్వం ఇచ్చే సాయం వివిధ దశల్లో ఇవ్వడం వల్ల ఏఎన్సీ చెకప్ చేసుకునేవారి సంఖ్య, మొదటి ఫుల్ కమ్యూరేషన్ చేసుకునేవారి సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఒకవేళ ఏక్స లెజస్ చేసుకుని, డెలవరీ ప్రైవేటులో మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. దీనివల్ల శిశు మరణాలు జారీగా తగ్గిపోయారు పలు సందర్భాల్లో అన్ని రాష్ట్రాల కంటే కొనసాగింది.ఎక్కువగానే జరుగుతున్నప్పటికీ నగదు బదిలీలాంటి.పథకాలు ఉంచటం జిల్లాలో ఇంకా మెరుగైన వైద్యసేవలు మహిళలు పొందడానికి అవకాశం ఉంటుందని.పలువురు కోరుతున్నారు. నిధులు విడుదల కాగానే లబ్ధిదారులకు అందజేస్తం.

### నరేందర్ రాథోడ్. డిఎం అండ్ హెచ్ ఓ.

గర్భిణులకు ప్రసవం అనంతరం అందించే ఎంపిహెచ్ కిట్లను తప్పకుండా అందిస్తున్నాము కానీ గత జూలై నుంచి నిధులు విడుదల కాకపోవడంతో డబ్బులు ఇవ్వలేకపోతున్నాము నిధులు విడుదల కాగానే తప్పకుండా లబ్ధిదారులకు డబ్బులు అందజేస్తాం.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువకులను సన్మానించిన గ్రామస్తులు

**తలమడుగు,జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగాలు పొందిన తలమడుగు గ్రామానికి చెందిన మంతెన సాయి, ఎడుమల రాజేష్, శ్రీరాముల పవన్ కళ్యాణ్, అదేవిధంగా కొన్ని రోజుల కింద పోలీసు ఉద్యోగాల్లో కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయిన హట్కర్ స్వయందీప్‌లను ఆదివారం తలమడుగు మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో వారిని శాలువాలతో సత్కరించి సన్మానించారు.గ్రామస్తులు మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన ఈ యువతను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని గ్రామ యువకులు సైతం ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాను నా రోజుల్లో గ్రామ యువకులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యపాల్ గంగన్న, రవి, అభిరామ్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్ రెడ్డి, ఆనంద్, సత్య నారాయణ, నారాయణరెడ్డి కాంత్ రెడ్డి, అనిరుద్, హనుమాన్లు, శంకర్ లు ఉన్నారు.



# ప్రజలు పౌర హక్కులు, అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### ❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలు పౌర హక్కులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ చట్టంపై అవగాహన ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ఎస్.సి., ఎస్.టి. కమీషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, మంచిర్యాల, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు తిరుపతిరెడ్డి, మోహన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డితో కలిసి ఎస్.సి.,ఎస్.టి., అట్రాసిటీపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2016లో జిల్లా ఏర్పాటు అనంతరం ఇప్పటి వరకు 2012 నుండి 2022 వరకు వివిధ కేసులలో 447 మంది బాధితులకు 4 కోట్ల 75 లక్షల 44 వేల 750 రూపాయల పరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు మందమర్రి మండలం ఎర్రగుంటపల్లెలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టాపులను మూసి వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దండేపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం అప్రోచోడ్ పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యాచార నిరోధక చర్యలు, నిబంధనలు తెలిపే విధంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో 3 రోజులలోగా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించే దిశగా ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జి.ఓ. నం.29 ప్రకారం నమోదైన ప్రత్యేక కేసులలో సమగ్ర విచారణ జరిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ నెల 30, 31 తేదీలలో సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీరాజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, ఆరోగ్య, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, రాజస్వ మండల అధికారి పర్యవేక్షించాలని, ఆయా మండలాల తహశీల్దార్ల సమన్వయంతో గ్రామసభల వివరాలు అందిరికీ తెలిసే విధంగా నిర్దిష్ట సమయానికి ముందు నుండి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పురపాలక సంఘాల పరిధిలో సివిల్ రైట్స్ డే సభలను నిర్వహించడం కమీషనర్లు బాధ్యతగా తీసుకోవాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రైమాసికంలో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు వేదికలకు సంబంధించిన వివరాలు కమిటీ సభ్యులకు, నాయకులకు తెలియజేయాలని అన్నారు. నమోదైన కేసులపై పూర్తి స్థాయి విచారణ జరుపాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాజాత ద్వారా సివిల్ రైట్స్ డే, పౌరహక్కులు, అట్రాసిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం డి.సి.పి. మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణతో పాటు ఎఫ్.ఐ.ఆర్. ప్రక్రియ వేగవంతం చేసేందుకు సంబంధిత ఎస్.హెచ్.ఓ.లు,సి.ఐ.,ఎస్.ఐ.ల సమన్వయంతో విచారణ ప్రక్రియ వేగంగా జరుపుతామని,సివిల్ రైట్స్ డే సందర్భంగా స్థానిక సి.ఐ., ఎస్.ఐ.లు గ్రామసభలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎఫ్.ఐ.ఆర్.స్థాయిలో 25 శాతం, చార్జ్ కోర్టుకు పంపినప్పుడు 50 శాతం, న్యాయస్థానంలో నిందితుడు నేరాన్ని అంగీకరించినప్పుడు 25 శాతం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేశం, బచ్చల అంజయ్య, కె.సత్యనారాయణ, రేగుంట లింగయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డి. మాధవన్, ఎం.సరోజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వార్డు కార్యదర్శుల ఎన్నిక



**శ్రీరాంపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మేకల దాసు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కారుకూరి నగేష్ అధ్యక్షతన నస్పూర్ మున్సిపాలిటీ కృష్ణ కాలనీలో నాల్గోవ వార్డు సిపిఐ ముఖ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అత్యధికంగా సింగరేణి కార్మికులు నివాసం ఉంటున్నా నాలుగో వార్డు పరిధి కృష్ణ కాలనీలో బొగ్గుచూరతో కలిగిన మురుగునీరు వస్తున్నాయని మంచినీరు సరఫరా సరిగా అయ్యేటట్టు చూడాలని,కాలనీలో పోచమ్మ గుడి ఆలయ నిర్మాణం చేపట్టాలని,స్మశాన వాటిక ఏర్పాటుబిచేయాలని ,కృష్ణ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, బస్టాండ్ వద్ద మంచినీరు పంపు ఏర్పాటు చేయాలని, కార్మికులు నివాసం ఉంటున్న క్వాటర్స్ స్లాపు బీచ్లులు ఊడిపోతున్నయని సమస్యల పరిష్కారంకోసం సంబంధిత అధికారుల దృష్టికి తీస్కువేలెంద్కు సిపిఐ పార్టీ, ఏఐటియూసీ యూనియన్ పని చేస్తుందని తెలిపారు . అనంతరం పదిహేను మందితో కొత్త కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నాల్గోవ వార్డు కార్యదర్శిగా చిలుక రామచందర్, సంయుక్త కార్యదర్శిగా దాసరి రాజేశం, సహాయ కార్యదర్శిగా పోతరాజుల విజయ్, కోశాధికారిగా ఇలవేణి సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బత్తుల క్రాంతి ,కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా బత్తుల నాగరాజు, మల్లయ్య, రియాజ్, రాజ్ కుమార్, శ్రీను ,పి వెంకటేష్ ,కొప్పుల లక్ష్మణ్, సదానందం మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## విద్యార్థులకు ఆంగ్లంలో ప్రతిభ వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమం.

**నేరడిగొండ జనవరి 28 సూర్య మేజర్ న్యూస్**



ఆంగ్లం పైన విద్యార్థుల ప్రగతి వెలికితీయడానికి 8 వ లేదా 9వ తరగతి విద్యార్థులకు,మండల స్థాయిలో సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు వచ్చే నెల 11న జిల్లా స్థాయిలో నిర్వహించే స్పెల్ వైజెడ్,అండ్ డ్రామా కార్యక్రమంలో పాల్గొంటారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్పీ సురేందర్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కలిశారు. ఇటీవల భారీ వర్షాలతో తెగిపోయిన సిరాల ప్రాజెక్టు,డోదర్న,హిప్నెల్లి చెరువులకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. గుండెగాం గ్రామ బాధితులకు తక్షణమే పునరావాసాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా సిరాల ప్రాజెక్టుకు నిధులు మంజూరుకావడంతో టెండర్లు నిర్వహించి సత్వరమే పనులు పూర్తయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు,పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్,బెల్తరోడా చెరువు,ఇతర దెబ్బతిన్న చెరువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత బడ్జెట్లో తమ నియోజకవర్గ సాగునీటి రంగానికి పెద్ద మొత్తంలో కేటాయించాల్సిందిగా కోరారు.



# సహజ పర్యావరణాన్ని రక్షించడం,మెరుగు పర్చడం బాధ్యతగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :**

అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపర్చడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా పశు వైద్య, సంవర్ధశాఖ సంయుక్త సంచాలకులు డా. రమేష్, జిల్లా పశు సంవర్ధశాఖ సహాయ సంచాలకులు ఈ. శంకర్తో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపర్చడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం ప్రతి పౌరుడి విధి అని అన్నారు. పశువులు, ఇతర జంతువులు, పక్షులను నిబంధనల మేరకు తరలించాలని,అక్రమ రవాణాకు పాల్పడితే శిక్షార్హులని, తెలంగాణ రాష్ట్ర గోవధ నిషేధ చట్టం ప్రకారం ఆవులు, దూడలను వధించడం నిషేధించడం జరిగిందని,జంతువుల,పక్షుల బలి నిషేధ చట్టం ప్రకారం ఆలయ ప్రాంగణాలు, ఇతర బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, కర్మాగారాలలో జంతువులు, పక్షులను బలి ఇవ్వడం నిషేధించడం జరిగిందని తెలిపారు. జంతువులను హింసించడం,బాధించడం, బాధ కలిగేలా ప్రవర్తించడం శిక్షార్హమైన నేరమని, పెట్ షాప్లు నిర్వహించే వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పెంపుడు జంతువుల సంతాన వృద్ధి, అమ్మే వ్యాపారం చేసే వారు తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. జంతు హింసకు పాల్పడినా, వాటి ఆవాసాలను ధ్వంసం చేసినా, వాటి సంరక్షణకు సేవ చేస్తున్న వారిని అడ్డుకొని ఇబ్బంది పెట్టినా శిక్షార్హులని అన్నారు. వీధి కుక్కలు, పిల్లుల సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేసేందుకు మున్సిపల్, జంతు సంరక్షణ సంస్థలు విధిగా జాతీయ జంతు కళ్యాణ మండలి గుర్తింపు, అనుమతి పొందాలని, జంతువుల అక్రమ రవాణా, అక్రమ వధ, జంతు సంరక్షణ కేంద్రాలలో హింసకు గురైన జంతువులు, పక్షులను సంబంధిత ప్రభుత్వ అధికారులు వాటిని సంరక్షణ కేంద్రాలకు పంపించేప్పుడు నిబంధనల మేరకు అర్హమైన సంస్థలకే ఇవ్వాలని తెలిపారు. వీధి కుక్కలు, పిల్లులు, పశువులు, పక్షులకు నివాస ప్రాంతాలలో ఆహారం అందించడం, సంరక్షించడం, వైద్యం అందించడం బాధ్యతగా తీసుకోవాలని, యజమానులు, నివాసితుల సంక్షేమ సంఘాలు తప్పనిసరిగా జంతు సంక్షేమ పర్యవేక్షక కమిటీలు ఏర్పాటు చేసుకొని వాటిని సంరక్షించాలని, పశువులు, కోడి పుంజులు,కుక్కలతో పందాలు,పోటీలు నిర్వహించడం, పాల్గొనడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబింద్రలో విద్యార్థులకు చేకుముకి టాలెంట్ పరీక్ష

**ముధోల్, జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలోని 80మంది విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. పాఠశాల ప్రన్సిపల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. చెకుముకి పరీక్ష ద్వార విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు సైన్స్ పట్ల అభిరుచి పెరుగుతుందని, మూఢ నమ్మకాల పట్ల అవగాహన కలుగుతుందని, శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని అన్నారు. అందరూ విద్యార్థులు పాల్గొనాలని, తర్వాత మండల స్థాయి, జిల్లా స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్ష పై చర్చ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీంరావ్ దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# "స్పెల్ విజార్డ్ కాంపిటీషన్"లో మిర్జాపూర్ పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి



**భైంసా,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

6వ తరగతి నుండి 8వ తరగతి వరకు గల ఆంగ్ల పాఠ్యాంశాలలోని పదజాలాభవృద్ధి పై"స్పెల్ విజార్డ్ కాంపిటీషన్"పోటీ నిర్వహించారు.ఈ పోటీలో భైంసా మండలం మీర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.ఆర్తి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని కె.ఆర్తిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విద్యాధర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి దశరథ్,మల్లికార్జున్, సత్యనారాయణ,శ్రీనివాస్,కృష్ణారావు,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్,పరీక్ష నిర్వాహక కమిటీ కన్వినర్గా రవీందర్ కుమార్ నియామకం



**బజార్ హత్నూర్ ,జనవరి 29,సూర్య న్యూస్,**

ఇంటర్మీడియట్ విద్యలో పరీక్షల వాతావరణం వచ్చేసింది.ఈ సందర్భంగా మార్పులు చోటు చేసుకున్న వేళ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్,జిల్లా పరీక్ష నిర్వహక కమిటీని (డెక్ )లను ప్రతి జిల్లాకు నియామకం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.అందులో భాగంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా జిల్లా కమిటీ కన్వీనర్గా ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ కుమార్ ను నియమించినట్లు.డిఐఓ కార్యలయ అధికారులు తెలిపారు. కమిటీ సభ్యులుగా ఆదిలాబాద్ జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ మాధవ్ రావును,సీనియర్ అధ్యాపకులు డి. శ్రీనివాస్ ని నియమించారు.కాగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ అధ్యాపక సంఘం (టిజిజెఎల్ఏ 475) ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరఫున అదిలాబాద్ జిల్లా ఎగ్జామినేషన్ కమిటీని కలిసి అభినంధనలు తెలిపారు.ఈ మేరకు రాబోయే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలలో,థియరీ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విధులు కేటాయించాలని, ఆ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ను కోరారు.అందుకు ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ రవీంద్ర కుమార్,సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ అధ్యాపక సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చొక్కాల రాజేందర్, స్టేట్ కౌన్సిలర్ తాళ్ల నర్సయ్య పి.ప్రవీణ్ కుమార్, సుధాకర్,రవికాంత్,నరేందర్ రెడ్డి, వాహిద్,సుభాష్,తిరుపతి రెడ్డి,జిల్లా ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎంఐఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**కాగజ్ నగర్, జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్ బీ ఉర్దూ మీడియం స్కూల్ (సర్ సిల్క్) విద్యార్థులకు సోమవారం మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్కులను ఉచితంగా అందజేశారు. ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొని 10 తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి పార్టీ అధ్యక్షుడు ఎంపీ అసుద్దీన్ ఓవైసి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గడువు ముగుస్తున్న కొద్ది టెన్షన్ టెన్షన్




**- బిల్లులు కాలే అప్పులు తీరలే పరిస్థితి ఏంటి**
**- మరోసారి పోటీ చేయాలంటే స్థిరాస్తి అమ్ముకొని పోటీ చెయ్యవలసిందేనా**
**- ఆర్థిక పరిస్థితులలో సత మతం అవుతున్న గ్రామ సర్పంచులు**

**ఆదిలాబాద్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రతి మండలం ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచులు ఐదు సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి కార్య క్రమాలు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపిస్తున్న విషయం అందరికీ తెలిసినదే అయితే చేయించిన పనికి బిల్లులు కాక పంచాయతీ సిబ్బందికి, అభివృద్ధి కార్యక్రమాలకు అయిన ఖర్చులు తమ జేబులో నుండి పెట్టవలసి పరిస్థితి వస్తుందని గత కొద్ది కాలం నుండి సర్పంచులు ఆవేదన వ్యక్తం చేసిన పట్టించుకునే వారే లేక కొంతమంది రాజీ నామాలు చేసిన సంఘటనలు ఉన్నాయి. మరికొందరు తమకున్న స్థిరాస్తులు అమ్ముకొని అప్పు చెల్లించిన సంఘటనలు కళ్ళముందే ఉన్నాయి. అయితే ప్రస్తుతం గ్రామ పంచాయితీ సర్పంచుల పదవీకాలం రెండు రోజులలో ముగియనుండగా పాత బిల్లుల పరిస్థితి ఏమిటి అనే అయోమయంలో పడ్డారు. మరోసారి పోటీ చేయాలి అనుకున్న ఉన్న ఆస్తులు అమ్ముకున్న సరిపోయే పరిస్థితి లేదని ఆలోచనలో పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే పదవీకాలం ముగింపు కాలం ఆసన్నం కావడంతో జిల్లా పంచాయతీ శాఖ అధికారులు అప్రమత్తమ య్యారు. ప్రత్యేక అధికారులు గ్రామ పాలన పర్యవే క్షిస్తున్నారు. మండల పరిషత్ సూపర్టెంట్ జూనియర్ ఇంజనీర్ వ్యవసాయ శాఖ అధికారులు విస్తరణ అధికారుల వైద్యాధికారులను,ఎంపిక జరుగుతూనే ఉన్నాయని సమాచారం కూడా గట్టిగానే వినిపిస్తుంది.అయితే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలపై దృష్టి పెట్టి పెండింగ్ బిల్లులు చెల్లిస్తే తప్ప వచ్చే సర్పంచి ఎన్నికల్లో మాజీ సర్పంచులు పోటీ చేసే అవకాశాలు అంతంతం మాత్రంగానే ఉన్నాయంటూ చర్చలు జరుపుతున్నారు. మాకు ఉన్న ఆస్తులు అమ్ముకున్న గెలిచే పరిస్థితి లేదని చర్చలు జరుపుతున్నారు. అయితే ఎవరైనా వివరణ కోరగా చేసిన అప్పులు చెల్లించడానికి మా ఆస్తులు సరిపోతాయి మరోసారి పోటీ చేయాలంటే మాకాడ రూపాయి కూడా ఉండే పరిస్థితి లేదు. అలాంటప్పుడు మేము ఎట్లా పోటీ చేయాలి మాకు పైసలు ఎక్కడినుండి వస్తాయంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మా పాత బకాయిలు చెల్లిస్తుందనే ఆశ కూడా మాకు లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అయోధ్య కాలినడక భక్తునికి ఘనంగా సన్మానం

**భైంసా,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన జాదవ్ మాధవ్ అయోధ్య వరకు పాదయాత్రగా దాదాపు 1200 కిలోమీటర్లు నడిచి వెళ్లి అయోధ్యలో బాల రాముని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువకుడు జాదవ్ మాధవ్ ను గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల,శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు డైరెక్టర్ ముష్కం ప్రసన్న రాణి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ భైంసా నగర ప్రచారక్ అనంత సాయి,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు నరేష్ గౌడ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి

**రామకృష్ణాపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టియుసి కార్యవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సమస్యలపై చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్తున్నట్టుగా పత్రిక సమావేశంలో తెలియజేశారు, ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రాంబాబు మాట్లాడుతూ.. అధికార గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన ఏఐటియుసి కార్మిక సమస్యలపై దృష్టి సాధించడం లేదని అందుకు ప్రత్యామ్నాయంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో స్థానిక సమస్యలైనటువంటి ఆర్కే ఓసి త్వరలో మూసివేస్తున్నట్టుగా వస్తున్న వార్తలతో కార్మికుల్లో ఆందోళన నెలకొన్నదని ఆర్కే ఓసి గని రామకృష్ణపూర్ కార్మికులకు గుండెకాయ వంటిదని దాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని,



అదేవిధంగా కొత్త బొగ్గు బావులను ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేయాలని, కార్మికుల సీనియారిటీ ప్రకారం వారికి నచ్చిన క్వాటర్స్ కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, అదేవిధంగా స్థానిక సిఎస్పీలో మహిళకార్మికులకు రెస్ట్ రూమ్ ను ఏర్పాటు చేయాలని ఇంకా కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తున్నట్టుగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బరావత్ రాంబాబు, ఆర్కే ఓసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్. రమేష్, ఎస్. రాములు, కె.ప్రభాకర్, పి. వెంకట నరసయ్య, పి. శ్రీనివాస్, ఇతర ఐఎన్టియుసి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సులుగా మండలానికి చెందిన 9 మంది ఎంపిక

**బెజ్జూర్,జనవరి 29బీసూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన స్టాఫ్ నర్సుల ఫలితాల్లో బెజ్జూర్ మండల వాసులు వారి సత్తా చాటారు.మండల వ్యాప్తంగా 9 మంది స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.మండలంలోని బొగుడగూడ గ్రామానికి చెందిన ఇద్దరూ ఒకే కుటుంబం నుండి ఉద్యోగానికి ఎంపికయ్యారు.గ్రామానికి చెందిన దుర్గం పత్రుభాయి,సిరిపూర్ పుష్ప అనే ఇద్దరు ఒకే కుటుంబం నుండి ఎంపికయ్యారు.సులుగుపల్లి గ్రామానికి చెందిన దుర్గం అపర్ణ,కుమ్మరి గీత,గబ్బాయి గ్రామానికి చెందిన సద్మేక అరుణ,సలగుపల్లి గ్రామానికి చెందిన ఆలం భానుప్రియ,మర్తిడి గ్రామానికి చెందిన పోర్తేటి సుజాత,బారెగూడ గోలేటి జ్ఞానేశ్వరి,సోమిని గ్రామానికి చెందిన కోరితే సునీత స్టాఫ్ నర్సులుగా ఎంపికయ్యారు.వీరంతా హైదరాబాదులో ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు.మండలంలో మొదటిసారి అత్యధిక మంది ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో మండల వాసులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.నిరుపేద కుటుంబాలకు చెందిన వీరంతా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తాము పేద ప్రజలకు సేవలందించి సహాయం చేస్తామని వారన్నారు.

## ఆక్రమార్కుల పై చర్య తీసుకోవాలి

**గుడిహత్నూర్, జనవరి 29 మేజర్ సూర్య న్యూస్**

కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపడుతుందని, ఉపాధి హామీ సిబ్బంది తమ స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి అభివృద్ధి కోసం వెచ్చించిన అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి సభ్యుడు పతంగే బ్రహ్మనంద్ అన్నారు.2022-23 సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో నాలుగు కోట్ల 50 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎంపీపీ భరత్ అధ్యక్షతన సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మస్టర్లపై ఏ అధికారుల సంతకాలు కూడా తీసుకోకుండా చెక్ మెజర్మెంట్ లేకుండా పనుల వివరాలు రికార్డులు చేశారని,పేస్లిప్ లు లేకుండానే కూలీలకు వేతనాలు చెల్లించినట్లు తనిఖీ బృందం సభ్యులు అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు.పనులు చేపట్టడానికి గ్రామసభల నుండి ఎలాంటి తీర్మానాలు లేకుండానే పనులు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.వ్యవసాయ భూముల్లో చేసిన పనులకు గాను రైతుల సంతకాలు లేకుండానే పనిచేసినట్లు రికార్డులు తయారుచేసినట్లు ప్రజా వేదికలో వెల్లడించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మృతి చెందిన వారి పేరున మల్టీ వర్కర్స్ పేరున వేతనాలు చెల్లించినట్లు సామాజిక తనిఖీలో బహిర్గతమైనట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ ప్రజావేదిక కార్యక్రమంలో ఏపీడీలు రాథోడ్ రవీందర్,వెంకటేశ్వర్లు,ఎంపీడీవో బండి అరుణ,ఈజీఎస్ ఏపీవో సుభాషిణి రెడ్డి,ఎస్ఆర్పీలు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# పాఠశాలే తోట




**తలమడుగు,జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

మారుమూల ఆదివాసి గ్రామం చూడడానికి చిన్న పల్లె ఆ పల్లెలోనే అతి చిన్న ప్రభుత్వ పాఠశాల స్థానిక పిల్లలంతా అందులోనే విద్యభ్యాసం అక్కడ చదివే ఒకటో తరగతి విద్యార్థి నుంచి ఐదవ తరగతి విద్యార్థి వరకు చదివితే అమృతాలు జారు విడిచినట్టే వాళ్ల చదువుతో ఈ తరంలో డిగ్రీలు చేసే యువకులు సైతం ఆశ్చర్యపోయేలా పాఠాలను పాటల రూపంలో మనసులో పదిలం చేసుకోవడమే కాదు ఎవరు అడిగినా నిల్చోని పాఠాలు చదివే ఈ చిన్నారులను చూస్తుంటే



కనువిందుపరిచేలా ఉన్నారు. విద్యలోనే కాదు ఆటపాటలతో పాఠశాల శుభ్రతలో కూడా పాఠశాలకు మేము సైతం అంటూ సొంత ఇంటిలాగా పరిశుభ్రంగా ఉండే పాఠశాల ఎక్కడో కాదు తలమడుగు మండలంలోని మారుమూల ఆదివాసి గిరిజన ప్రాంతమైన పల్సికే గ్రామంలో ఈ పాఠశాల కలదు ఈ పాఠశాలలో చెప్పే హెడ్మాస్టర్ సురేందర్ విద్యార్థులను కన్నబిడ్డల చూసుకోవడమే కాదు వాళ్లకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తారు. స్వయంగా ఆ ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఎలాంటి పెస్టిసైడ్ వాడిన కూరగాయలు కాకుండా పాఠశాల ఆవరణలోని కూరగాయలను గత కొన్ని సంవత్సరాలుగా పండిస్తున్నారు ఈ పాఠశాలలో టమాటలు, వంకాయలు, పాలకూరలు, మెంతికూర, కొత్త మీరు, మిరపకాయ, అలిచేంత, బెండకాయ, చిక్కుడుకాయ అనేక రకమైన కూరగాయలు అదేవిధంగా జామ చెట్టు, పాపై చెట్టు మరిన్ని పళ్ళ చెత్త తో పాటు మంచి సుహాసనను అందజేసే పూల చెట్లు సైతం కనువిందుపరిచే ఈ పాఠశాలకు ఈ పాఠశాలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో తెలంగాణకు హరితహారం లో భాగంగా మా బడి తోట కార్యక్రమంలో ఈ పాఠశాలకు 2019 జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా 2020 లో విద్యార్థుల వికాసానికి అకుంఠిత దీక్షతో త్రికరణశుద్ధిగా కృషి చేసినందుకు అభినందిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఈ పాఠశాలకు హెడ్మాస్టర్ గా వ్యవహరిస్తున్న సురేందర్ కు అప్పటి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నరు. అంతేకాదు ఈ పాఠశాల హెడ్మాస్టర్ సురేందర్ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కూడా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పాఠశాల తోటలో విద్యార్థులు విహరిస్తూ ఆ పక్కనే ఉన్న పాఠశాల ఖాళీ స్థలంలో ఆటలాడుతూ అటు విద్య ఇటు ఆటలు మరోవైపు పాఠశాలకు సేవలందిస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండడానికి ఆ పాఠశాల హెడ్మాస్టర్ ఎమ్.సురేందర్ ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన సేవలకు గ్రామస్తులు సైతం సొంత ఇంటి మనిషి లాగా చూసుకుంటారు. ఇలాంటి పాఠశాలను చూస్తుంటే పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలాల్లో మినీ తోటను వేస్తూ విద్యార్థులకు మంచి కూరగాయలు అందించే వారవుతారు అదేవిధంగా పూల తోటలతో సుహాసన వెదజల్లే తోటల చేసుకోవడానికి వీలుంటుంది.

## ఎం సురేందర్ పల్సి (కే) హెడ్మాస్టర్

ఇది ప్రభుత్వ పాఠశాల కానీ ఇది స్వంత ఇంటిలాగా మా విద్యార్థులు చూసుకుంటారు చూడడానికి చిన్నపిల్లలే కానీ విద్యలో ఆటపాటల్లో పాఠశాలకు సేవలు అందించడంలో వాళ్లకు సాటి ఎవరు రారని నా అభిప్రాయం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఎా ం.ˊ శా ల న ు సుందరికృతంగా మారుస్తూ ఎక్కడెక్కడో కూరగాయలు తెచ్చి వన్డే బదులు సొంతంగా పండించుకొని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా మంచి భోజనాన్ని అందించవచ్చు కనుకనే పాఠశాలలో తోటగా ఏర్పరిచం. ఇక్కడి ప్రజలు విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి అందరూ కృషి చేస్తున్నారు.



**ఎం.సురేందర్**
**పల్సి(కే) ప్రధానోపాధ్యాయులు**

**దుర్వ సిద్దు... విద్యార్థి**

మా పాఠశాలలో మా సారు మాకు మంచి పాఠాలు చెప్తారు. మాకంటే పెద్ద వాళ్ళతో ఎలా నడుచుకోవాలో చెప్తారు. పాఠశాలలో తోటలో పండిన టమాట వంకాయ అలిచింత కూరగాయలతో చాలాసార్లు భోజనం చేసాము మా పాఠశాలలో మా కూరగాయలతో తినటం మాకెంతో సంతోషంగా ఉంది.



**సలాం శైలజ...విద్యార్థీ**

మా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు మన దేశ సాంప్రదాయాల గురించి మా సార్ వచ్చారు పాఠశాలలోని పండగలు దేశం కోసం పోరాడిన మహనీయుల చరిత్ర గురించి చెప్తారు ఇంటిదగ్గర ఎలా ఉండాలో చెప్తారు. మాకు ఏమి కావాలన్నా హెడ్మాస్టర్ తీసుకొస్తారు మమ్మల్ని బాగా చూసుకుంటారు పాఠాలు నేర్పుతారు ఆటపాటలు నేర్పిస్తారు.



## నస్పూర్ నూతన సీఐగా ఆకుల అశోక్

**శ్రీరాంపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల బదిలీల్లో భాగంగా సిసిఆర్‌బి రామగుండంనుండి మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ అయిన ఆకుల అశోక్ సీఐగా మంచిర్యాల్ రూరల్ సర్కిల్ భాద్యతలు తీసుకున్నారు.నస్పూర్ మండలంలో శాంతిభద్రతలకు అందరూ సహకరించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న, పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు, ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపినారు.

## మాజీ పిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు-కంది శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాద్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్,**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సారెడ్డి మరణం పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని నర్సారెడ్డి పెద్ద కుమారుడు డాక్టర్ సుదర్శన్‌రెడ్డి నివాసగృహం వైట్ హౌస్‌కు వెళ్లి కుటుంబ సభ్యులను కేఎస్‌ఆర్ పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిష్టించి ప్రజలకు సేవలందించారని కంది శ్రీనివాసరెడ్డి కొనియాడారు.ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా, ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీగా ప్రజాసేవకే అంకితమై పనిచేశారని గుర్తు చేశారు. ఆయన మృతి పార్టీకి, ప్రజానీకానికి తీరనిలోటని పేర్కొన్నారు. కంది శ్రీనివాసరెడ్డి వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పిప్పల్‌కోటి మాజీ సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు కళ్లెం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో వ్యక్తికి 7 సంవత్సరాల జైలు శిక్ష

**కాగజ్‌నగర్,జనవరి29,సూర్య మేజర్ న్యూస్**

వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ కే.సాగర్, కాగజ్నగర్ సబ్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ (హెడ్ కానిస్టేబుల్)తెలిపిన వివరాలప్రకారం 2022 సంవత్సరంలో కాగజ్నగర్ గుంటూరు కాలనీకి చెందిన మునిగల సదానందం పై , కాగజ్ నగర్ సర్ సిల్క్ కాలనీకి చెందిన ఉయ్యాల గోపి హత్య చేసిన నేరం పై కేసు నమోదు కాగా, పీ.పీ జగన్ మోహన్ రావు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా,అప్పటి ఐ.ఒలు కే రవీందర్ సీఐ, డి.సాగర్ ఎస్సై, విచారణ జరిపగా హత్య నేరం రుజువు కావడంతో నేరస్తుడు ఉయ్యాల గోపికి సెక్షన్ 302 ఐపిసి ప్రకారం, 7 సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరిగింది.కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులు, కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ అభినందించారు.

## బొమ్మల కొలువుతో సందడి

**మందమర్రి టౌన్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సింగరేణి క్లబ్ అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ అధ్యక్షతన మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో సోమవారం నిర్వహించిన బొమ్మల కొలువు కార్యక్రమం వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం సతీమణి శారద బలరాం, ఆపరేషన్స్, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికే శ్రీనివాస్ సతీమణి కళ్యాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, నాటికలు వీక్షకులను విశేషంగా పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల, ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జిఎం సతీమణి రాధా కుమారి సంజీవరెడ్డి, ఎస్టిపిపి జిఎం సతీమణి భవాని, క్లబ్ కార్యదర్శి కావ్య, జాయింట్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత, ఆటల కార్యదర్శి ఊర్మిళ, సభ్యులు సుప్రియ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## స్పెల్ విజార్డ్ పోటీలను ప్రారంభించిన డీఈవో

**నిర్మల్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



విద్యార్థుల్లో ఆంగ్లంపై ఆసక్తిని పెంచే విధంగా ఈ కార్యక్రమం ప్రారంభించడం సంతోషమని జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం నిర్మల్ లోని జుమ్మెరత్ పేట్ ఉన్నత పాఠశాలలో మండల స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటీషన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.

## రైతు నామిని వివరాల సేకరణ

**సోన్, జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని మాదాపూర్ గ్రామంలో రైతు బీమా కొరకు సోమవారం నామిని వివరాలను సేకరించినట్లు ఏఈఓ అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన సల్ల మల్లు అనే రైతు ఈనెల 26వ తేదీన అనారోగ్యంతో మరణించాడని, మృతుని కుటుంబ సభ్యులకు రైతు బీమా అందించుట కొరకు, ఆన్లైన్లో వివరాలను పొందుపరచడానికి నామిని వివరాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, సెక్రెటరీ గోపాల్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వాహనదారులకు అవగాహన కల్పించడం కోరకు ప్రమాద సూచికల (ఫ్లెక్సీలు) ఏర్పాటు

**రామకృష్ణాపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**





మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆదేశాల అనుసారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు రామకృష్ణాపూర్ రైల్వే గేట్ గేటు వేసి ఉండగా ట్రాక్ దాటడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అలా దాటడం చట్టరీత్యా నేరమని, అదేవిధంగా జాతీయ రహదారి పై వివిధ కూడలిల వద్ద వాహనదారులకు అవగాహన కల్పించడం కోరకు ప్రమాద సూచికలను ( ఫ్లెక్సీలు) ఏర్పాటు చేసిన రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్ సిబ్బంది.

## మహిళకు రక్తదానం చేసిన యువకుడు

**భైంసా,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్:**




భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోనీ(23)అనే మహిళకు డెలివరీ సమయంలో రక్తం తక్కువగా ఉండడం కారణంగా బి పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది.వెంటనే ఆసుపత్రి సిబ్బంది సురేష్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ కు సంప్రదించగానే భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన వినాయక్ అనే యువకుడు ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రానికి వచ్చి బి పాజిటివ్ రక్తాన్ని ఇవ్వడం జరిగింది.ఇప్పటివరకు యువకుడు 6సార్లు రక్తం ఇవ్వడం జరిగిందని రక్తనిధి సిబ్బంది తెలిపారు.అనంతరం రక్తదానం చేసిన యువకున్ని ఆసుపత్రి సిబ్బంది దొడ్లోల్ల సురేష్,బాలాజి, రోగి బంధువులు అభినందించారు.

## మందమర్రిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

**మందమర్రి టౌన్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



మందమర్రి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల సతీష్ బాబు, వేముల శ్రీనివాస్ లు మండల అధికారి శశికళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ మందమర్రి పట్టణ పరిసరాల్లో ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలు ఆర్పడానికి ఫైర్ ఇంజన్ అందుబాటులో లేకపోవటంతో అపార నష్టం కలుగుతుందని అన్నారు. మందమర్రి పట్టణంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే, సమాచారం అందించిన అనంతరం దాదాపు 15 కిలోమీటర్ల దూరంలోని జిల్లా కేంద్రమైన మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్ రాక ఆలస్యం ఏర్పడి అప్పటికే అగ్ని ప్రమాదం మరింత విస్తరించి ఎక్కువగా జరుగుతుందని ఇలాంటి సంఘటనలు మందమర్రి పట్టణంలో ఎన్నో జరిగాయనీ, ఇటీవల జనవరి 22వ తారికున పట్టణ మార్కెట్ ప్రాంతంలో ఒక సెలూన్ షాప్ షాట్ సర్క్యూట్ తో దగ్ధమైతుండగా స్థానికుల సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో సెలూన్ షోప్ పూర్తిగా దగ్ధమైన అనంతరం ఫైర్ ఇంజన్ వచ్చిందని, ఫైర్ స్టేషన్ మందమర్రి పట్టణంలో ఉండి ఉంటే కొద్ది నిమిషాల వ్యవధిలోనే సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకుని నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మందమర్రి మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు ఎంతో అవసరమని అందుకు అధికారులు, నాయకులు దీనిపై దృష్టి సారించి ఫైర్ స్టేషన్ ఏర్పాటు దిశగా ముందుకు సాగాలని సతీష్ కోరారు.

## సీసీసీ టెంట్ హౌజ్ నూతన కమిటీ ఎన్నిక

**నస్పూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



సీసీసీ టెంట్ హౌజ్ అసోసియేషన్ ఎన్నికలు సిసిసి సోమవారం నర్సయ్య భవన్‌లో నినిర్వహించారు. ఈ ఎన్నికల్లో సీసీసీ లోని టెంట్ హౌజ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా దాసారపు రవి, ఉపాధ్యక్షుడుగా మల్క రాజేశం, కోశాధికారిగా ఎండి అల్తాఫ్ లను ఎన్నుకున్నారు.నూతన కమిటీకి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

**కడెం, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



విద్యుత్ బిల్లుల బకాయిలు సకలంలో చెల్లించాలని విద్యుత్ అధికారులు అన్నారు. పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లుల వసూలు కోసమే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కడెం మండల విద్యుత్ శాఖ ఏఈ సుమన్ కుమార్ తెలిపారు.కడెం మండలంలోని లక్ష్మీ సాగర్ గ్రామంలో నిర్వహించిన విద్యుత్ బిల్లుల వసూలు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు వినియోగించిన విద్యుత్ నకు సకాలంలో బిల్లులు చెల్లించి, నాణ్యమైన విద్యుత్ పొందాలని కోరారు. అక్రమ విద్యుత్ వినియోగం చట్టరీత్యా నేరం అన్నారు. గ్రామాల్లోకి వస్తున్న విద్యుత్ సిబ్బందికి సహకరించి , వారి వారి బిల్లులను చెల్లించగలరాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్‌కు శతావధాన ప్రచ్ఛక్ పురస్కారం

**నిర్మల్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్య కవి వెంకట్‌కు శతావధాన ప్రచ్ఛక్ సన్మాన పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ దేవులపల్లి రామానుజ రావు కళామందిర్ దర్శనం ఆధ్యాత్మిక మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన మహోత్సవంలో వెంకట్ పురస్కారం అందుకున్నారు. ఈనెల 26 నుంచి 28 వరకు జరిగిన శతవధానంలో ఆయన పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రజావాణికి మూడు దరఖాస్తులు

**బెల్లంపల్లి టౌన్, జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ బిట్ట సుధాకర్ తెలిపారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఆగ్రోస్ యూరియా

**నిర్మల్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ లోని చిట్యాల్ డీసీఎంఎస్, ప్రతిమ అగ్రీ సర్వీసెస్, ఏఆర్ఎస్కే(ఆగ్రోస్) ఎరువుల పంపిణీ కేంద్రాల్లో, కొండాపూర్, మంజులాపూర్, ముక్తాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. మార్కెట్లో ప్రైవేటు దుకాణాల్లో ఉన్న ధరలతో సరిపోలిస్తే తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఏర్పాటు

**ముధోల్, జనవరి29, సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండల కేంద్రంలోని నాగార్జున నగర్ బుద్ధ విహార్ ఆవరణలో సోమవారం మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా ఖాలీద్ పటేల్, దేవోజి భూమేష్ ప్రధాన కార్యదర్శిగా తాటివార్ రమేష్, గౌరవ అధ్యక్షులుగా గుంజలోల్ల నారాయణ, ఎజారుద్దీన్, కోశాధికారిగా సాయన్న, సంయుక్త కార్యదర్శి కోరి పోతన్న, అధికార ప్రతినిధులుగా విశ్వంబర్, లక్ష్మణ్, రాహుల్, సంగోళ్ల పోతన్న, బాలోల్ల బాబులను ఎన్నుకున్నారు. ఏప్రిల్ 11లోపు మాహత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. దేశంలోని అన్ని వర్గాలకు మార్గదర్శకులుగా మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఎంపిటిసి సరళ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అనిల్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాలీద్, నాయకులు గంగాధర్ చందనే, నారాయణ వాగ్మరే, కెర్బా వాగ్మరే, మదన్ మోరే, అశోక్ వాగ్మరే, ఇమ్రాన్, యూనిస్, వందేమాతరం, మనోరంజన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వన్

**నిర్మల్ జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**




ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వన్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయనీ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్ లకు అర్జీదారులు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ సిఐగా జి.మల్లేష్ బాధ్యతల స్వీకరణ

**ముధోల్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**




మండల కేంద్రమైన ముధోల్‌లోని సర్కిల్ కార్యాలయంలో సోమవారం ముధోల్ సిఐగా జి.మల్లేష్ పదవి బాధ్యతలను స్వీకరించారు. సీఐగా విధులు నిర్వర్తించిన వినోద్ ఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ సిఐగా విధులు నిర్వహిస్తున్న జి.మల్లేష్ బదిలీపై ముధోల్ కి వచ్చారు. ఎస్సైలు సాయి సాయికిరణ్, మోహన్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాక్టర్ యజమానుల మధ్య గొడవ ఒకరి మృతి

**బెల్లంపల్లి జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో దారుణం జరిగింది. హనుమాన్ బస్తీకి చెందిన ట్రాక్టర్ యజమానులు గాజవేని శ్రీధర్, రాంనగర్ బస్తీకి చెందిన మొయినుద్దీన్లకు మధ్య ఇసుక, ఇటుక ట్రిప్పుల విషయంలో గొడవ జరిగింది. ఈ క్రమంలో మొయినుద్దీన్ కర్రతో శ్రీధర్ను బలంగా కొట్టాడు. దీంతో శ్రీధర్ ను కుటుంబసభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

సూర్య

మంగళవారం, 30 జనవరి 2024

## కాంగ్రెస్ పార్టీ మహానాయకుడిని కోల్పోయింది

### - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**నిర్మల్ జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**



మాజీ మంత్రి నర్సారెడ్డి గారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ,నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ,నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాస గృహం వైట్ హౌస్ లో నర్సారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతు నర్సారెడ్డి గారు కాంగ్రెస్ హయాంలో పిసిసి చీఫ్ గా కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందించారని గుర్తు చేశారు. అయన కొన్ని పర్యాయాలుగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు ఒక గొప్ప నేతను కోల్పోయిందని పేర్కొన్నారు. వారి మరణం యావత్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని,మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ...అయన పవిత్ర ఆత్మకు శాంతికి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారితో పాటు నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క గారు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఉన్నారు.

## మాజీ మంత్రి పి. నర్సారెడ్డి మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు

### - ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

స్వాతంత్ర సమరయోధులు, సీనియర్ రాజకీయ నాయకులు, నిర్మల్ నియోజకవర్గం మలక్ చించోలి గ్రామానికి చెందిన పొద్దుటూరి నర్సారెడ్డి మృతి పట్ల నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని చెప్పారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన స్వగృహంలో నర్సారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తనకు రాజకీయ గురువుగా భావించే నర్సారెడ్డిగారు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసి నిర్మల్ ప్రాంతానికే కాకుండా తెలుగురాష్ట్రానికి గొప్ప పేరుతీసుకొచ్చారని గుర్తు చేశారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## నర్సారెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సంతాపం



మాజీ పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పి. నర్సారెడ్డి మరణం పట్ల మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసం లో నర్సారెడ్డి భౌతిక కాయంపై పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. నర్సారెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నర్సారెడ్డి గారి మృతి పట్ల సంతాపాన్ని, ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. విలువలు కలిగిన రాజకీయ నాయకుడిగా, సుపరిపాలనా దక్షుడిగా అందరి మన్ననలు పొందాన్నారని గుర్తు చేశారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అలంకరించిన నర్సారెడ్డి మృతి తెలంగాణ రాష్టానికి , ముఖ్యంగా నిర్మల్ జిల్లాకు తీరని లోటన్నారు. నిర్మల్ ప్రాంత వాసిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. నర్సారెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారికి లాంఛనాలతో నర్సారెడ్డి అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత నర్సారెడ్డికి మీరిచ్చే గౌరవం ఇదేనా?

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరపకపోవడం శోచనీయమని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పి. నర్సారెడ్డి అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించించారు. అప్పటి సీఎం జలగం వెంగళరావు మంత్రివర్గంలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారని, వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత ఎంపీగా ప్రజా సేవలో కొనసాగిన ఆజాత శత్రువు లాంటి నర్సారెడ్డి అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ అంత్యక్రియలు అధికారికంగా జరపకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతికి సింగరేణి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి

**బెల్లంపల్లి టౌన్, జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**



ఈ నెల 22న జీడీకే టూ ఇంక్లైన్ డబ్బుల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మైనింగ్ సర్దార్ సమ్మి రెడ్డి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది సర్దార్ సమ్మిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎస్సీ ఎల్ యు టిఎన్టియుసి యూనియన్ తరపున ఆ భగవంతున్ని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము అట్టి యాక్సిడెంట్లు గని ప్రమాదంగా గుర్తించి ఆయనకు కోటి రూపాయలు ఇగ్రేసి చెల్లించాలని ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని బాధితులపై తగిన చర్యలు తీసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించాలని టిఎన్టియుసి డిమాండ్ చేశారు. టి.మని రాంసింగ్ ఎస్సీఎల్యు ప్రధాన కార్యదర్శి టిఎన్టియుసి ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ పాల్గొన్నారు.


## ప్రారంభమైన మస్కాపూర్ ఎంపీ ఎల్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్

**ఖానాపూర్ టౌన్ జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**



మస్కాపూర్ ఎంపీ ఎల్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు ఖానాపూర్ ఎస్సై లింబాద్రి ప్రారంభించారు. క్రికెట్ జట్టును అభినందించి మ్యాచ్ ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్ మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్ సర్పంచ్ మహేందర్ ఉప సర్పంచ్ ధోనికేని సాగర్ పాల్గొన్నారు ఆదివారం మొదటగా సన్రైజర్ వర్సెస్ మస్కాపూర్ రాయల్స్ జట్టులో ఆడగా సన్రైజర్ టీమ్స్ విజేతగా నిలిచారు నాలుగు మ్యాచ్లు ఆడగా అందులో రెండు మ్యాచులు సన్రైజర్ టీం గెలుపొందగా మస్కాపూర్ వారియర్స్ రెండో స్థానంలో గెలుపొందారు భారీ ఉద్ఘంటల మధ్య పోరు కొనసాగింది ఈ మ్యాచ్ చూడటానికి అభిమానులు క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**సోన్, జనవరి 29 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో సోమవారం క్షేత్ర పర్యటనల్లో భాగంగా వరి పంటను మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వేసంగి వరి పంటలో సంభవించే మోగి పురుగు గురించి, జింకు లోపాల గురించి రైతులకు పలు సూచనలు చేశారు. మోగి పురుగు నివారణకు పీజీ గుళికలను తగిన మోతాదులో చల్లుకోవాలని, అలాగే జింక్ లోపం సంభవిస్తే తగిన క్రిమిసంహారక మందులను పిచ్చికారి తీసుకోవాలన్నారు. ఈయన వెంట ఏఈఓ అశోక్, రైతులు మహేందర్ రెడ్డి, సాజిత్ ఉన్నారు.